


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 11 నవంబర్ 2025 | పేజీలు : 10

## డా.అందెశ్రీ మరణం తీరని లోటు



తూప్రాన్ ప్రజాజ్యోతి నవంబర్ 10 ప్రముఖ కవి జయ జయ హే తెలంగాణ ఉద్యమ గీత రచయిత డా అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు.వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటని అయన అన్నారు.అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని బుడ్డ భాగ్యరాజ్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అందెశ్రీ మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## మెదక్ అభివృద్ధిలో రాజీలేదు

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే లక్ష్యం
- మాది పేదల ప్రభుత్వం
- ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు

మిగతా 2లో





## మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

రాజ్ పల్లి, మల్కాపూర్ తండా,కోమ్ టూర్ లలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పర్యటిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశములో మాట్లాడు తూ .. రూ 35వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామన్నారు.

ఇందిరమ్మ ఇళ్ళు, గృహ లక్ష్మి,మహాలక్ష్మి పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.



## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




## దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి: కలెక్టర్ ప్రావీణ్య



మిగతా 2లో

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

**సంగారెడ్డి , నవంబర్ 10, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజ రాణిలతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించారు.

ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**కలెక్టర్ మాట్లాడుతూ...**

ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలి. పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తుదారులకు సరైన సూచనలు అందించాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 31 దరఖాస్తులు స్వీకరించబడ్డాయని, వాటిని సంబంధిత శాఖలకు పంపించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈ ఓ జానకి రెడ్డి, పి డి, డి ఆర్ డి ఓ జ్యోతి, రెవెన్యూ, పోలీస్,పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, సంక్షేమ శాఖల అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి: కలెక్టర్ ప్రావీణ్య

**కల్హే ర్. 10. నవంబర్ట ప్రజా జ్యోతి.**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ గత రెండు శతాబ్దాల నుంచి జాతీయ రహదారి 161. నుంచి కేవలం 5కిలోమీటర్ల దూరం వ్యవధిలో ఉంది ఎన్నోసార్లు పత్రికలలో పలు దృశ్యం మాధ్యమాలలో ఎన్నోసార్లు స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టిలో గత టిఆర్ఎస్ హయంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే. మహా రెడ్డి భూపాల్ రెడ్డి స్థానిక ప్రజలు నాయకులు వినతులు సమర్పించిన నిమ్మకు నీరెత్తినట్టు రోడ్ల మరమ్మత్తు గురించి పట్టించుకున్న వారు ఉన్నారా లేరా అన్నట్టు మర్చిపోయినట్లుగా ఉన్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం నడవడానికి కూడా సహకరించాలి రోడ్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నోసార్లు రోడ్లపైనే పలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన వారు అలాగే 108 వాహనంలో సాధారణ కాన్పులు జరిగినాయి అని తల్లి బిడ్డను క్షేమంగా చేర్చడానికి చెడిన రోడ్ల పలు జరగరాని అనర్థాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వెలుగుతున్న సందర్భంలో

జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. టెండర్లు పూర్తయిన రోడ్లకు వెంటనే పనులు ప్రారంభించిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కనీసం ఉన్నతాధికారులు ఇచ్చినటువంటి ఆదేశాలు వెనువెంటనే అమలు జరిగేటట్లు స్థానిక ప్రజా నాయకులు కలగజేసుకుని వెంటనే సహజ సహకారాలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నాను

# మెదక్ అభివృద్ధిలో రాజీలేదు

**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 10:** మాది పేదల ప్రభుత్వమని, మెదక్ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ స్పష్టం చేశారు. సోమవారం మెదక్ మండలంలోని ఖాజీపల్లి, కొంటూరు, తిమ్మానగర్, చీపురు దుబ్బ తండా లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. చీపురు దుబ్బ తండా లో నూతన గ్రామ పంచాయితీ భవన ని ప్రారంభం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూమాది పేదల ప్రభుత్వమని.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామనొలిపారు.అన్నదాతలకు రైతు భరోసా, రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి




కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల దుర్గ భవాని టెంపుల్, ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చి ల అభివృద్ధి కి గత ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత బంధు, బిసి బంధు ఇస్తామని బిఆర్ఎస్ నేతలు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో మెదక్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూము లను కబ్జా చేశారన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. హవేలి ఘనపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేత నోముల శ్రీకాంత్ తండ్రి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో దివ్యంగులకు వచ్చినా చెక్కులను అబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, శంకరప్పా, బొల్లారం రమేష్, నాగరాజు, పరుశరామ్ గౌడ్,ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

**మెదక్ (ప్రజాజ్యోతి), 10 నవంబం**

",మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి 100% రాయితీ తో చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మెదక్ మండలం కోంటూర్ పెద్దచెరువులో 1,84,500 చేప పిల్లలు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత మత్స్య శాఖ అధికారులు మత్స్య సహకార సంఘ సభ్యులతో కలిసి విడుదల చెయ్యడం జరిగింది . అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు.మెదక్ శాసన సభ నియోజకవర్గ పరిదిలోని (546) చెరువు లు కుంటలలో (రూ.200.88) విలువ గల (211.39) లక్షల చేప పిల్లలు సరఫరా చేయబడునని తెలిపారు. ఇందులో భాగంగా (39) పెరినియల్ చెరువులలో (63.28) లక్షల 80-100 మిమి సైజు గల చేపపిల్లలు మరియు (507) సిసనల్ చెరువులలో (148.10) లక్షల 35-40 మి మి సైజు గల చేపపిల్లలు విడుదల చేయబడునన్నారు. అదేవిదముగా జిల్లాలోని (1728) చెరువు లు కుంటలు మరియు పోచారం, హల్దీవాగు ప్రాజెక్టులలో రూ.(488.75) లక్షల విలువగల (550.88) లక్షల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. (82) పెరినియల్ చెరువులలో (132.43) లక్షల 80-100 మిమి సైజు గల చేపపిల్లలు మరియు (1646) సిసనల్ చెరువులలో (418.45) లక్షల 35-40 మి మి సైజు గల చేపపిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలోని (309) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (16,820) సభ్యులకు జీవనోపాది కలుగుట వలన వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. మెదక్ శాసన సభ నియోజకవర్గ పరిధిలోని (98) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (6762) సభ్యులకు జీవనోపాధి కలుగుట వలన ఎంతోసంతోషిస్తున్నామన్నారు. జిల్లా ప్రజలకు తాజా చేపల మాంసము పుష్కలముగా లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎం రామకృష్ణ, అధ్యక్షులు ఎల్ల బోయిన ప్రశాంత్, డైరెక్టర్ జి దేవేందర్, జి అంజయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోకర్ణేశ్వరాలయంలో భద్రకాళి సమేత వీరభద్ర కళ్యాణం



**రేగోడు ప్రజా జ్యోతి (నవంబర్ 10):** గోకర్ణేశ్వర శివాలయంలో భక్తిశ్రద్ధలతో శివ స్వాముల శివ నామస్మరణతో అంగరంగ వైభవంగా ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వాముల వారి కళ్యాణం కన్నుల పండుగ జరిగిందని ఆలయ పూజారి మహేష్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామస్తులు అధిక సంఖ్యలో శివ నామస్మరణతో భక్తితో అందరూ పునీతుల అవ్వాలని అలాగే ప్రతి ఒక్కరూ దైవస్మరణతో ధర్మ మార్గంలో నడవాలని గురు స్వామి శంకర్ తెలిపారు కార్యక్రమంలో కల్లేటి అశోక్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో రేగోడు మండల పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్యామ్ రావుకులకర్ణి మాజీ జెడ్పిటిసి రాజేందర్ పటేల్ వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేటి శ్రీధర్ గుప్తా పిఎసిఎస్ మాజీ చైర్మన్ గుప్తా కుమ్మరి నారాయణ పిఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు పోలీస్ కృష్ణ శంకర్ గౌడ్ సతీష్ గౌడ లక్ష్మణ్ మల్లికార్జున్ వీరన్న నవీన్ సాయి శివ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## లక్షల రూపాయల విలువ చేసే ట్రాక్టర్ వృధా!.

కల్హే ర్ 10. నవంబర్, ప్రజా జ్యోతి.



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల క్రితం లక్షల రూపాయలు వెచ్చించి ఐచర్ కంపెనీకి చెందిన ట్రాక్టర్లు రైతులకు ఉపయోగపడతాం తీసుకురావడం జరిగింది కానీ ఏ రైతుకు ఉపయోగం లేకుండా వ్యవసాయ గిడ్డంగిలో మూలకు చెడిపోయి పాత ఇనుప పనిముట్లుగా మారిందని. రైతులకు అందుబాటులో ఉన్న రోజుల్లో కూడా ఉపయోగించని లక్షల రూపాయలు విలువ చేసే వ్యవసాయ రైతు సోదరుల కొరకు ఉపయోగాలతో తెచ్చిన లక్షల రూపాయలు వృధాగా అవుతున్నాయని రైతులు ఎన్నోసార్లు సంబంధించిన వ్యవసాయ గిడ్డంగి అధికారులను కానీ వ్యవసాయ డైరెక్టర్లను గాని అడిగిన ఎవరు పట్టించుకోలేదు లక్షలలో రూపాయల విలువచేసే ట్రాక్టరు మూలకు ఉండడం వలన ఎవరికి ఉపయోగం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై ఉన్నత అధికారులు చర్య తీసుకుని వెంటనే మరమ్మత్తులు నిర్వహించి రైతు సోదరులకు ఉపయోగపడేటట్లు. నిర్వహణ బాధ్యతలను వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి కి అప్పగించగలరని రైతులు మనవి చేయుచున్నారు .


## ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి

**రేగోడ్ ప్రజా జ్యోతి (నవంబర్ 10):** మండలంలోని బూరెలు వాడాకు తండాకు చెందిన బురన్ వాడి తండాకు చెందిన రాందాస్ నాయక్ వయసు 38 సంవత్సరాలు వ్యక్తి ఎప్పటిలాగే తన వ్యవసాయ పనులను నిమిత్తం వెళ్లి బర్రె షెడ్డులో ప్రమాదవశాత్తు కరెంటు తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగిందని ఎస్ఐ పోచయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు భార్య సునీతా బాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని చర్యలు తీసుకుంటామని ఎస్సై పోచయ్య తెలిపారు.



# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### భక్తి భావంతో పూజల్లో పాల్గొన్న భక్తులు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (నవంబర్10)** పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బృందావన్ టీచర్స్ కాలనీలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దీపారాధన చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు హాజరై భక్తి భావంతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతు అయ్యప్ప స్వామి పూజలు మనలోని ధర్మం, నిష్ఠ, నియమం, భక్తిని పెంపొందిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో నియమ నిష్ఠతో జీవిస్తే సమాజం సక్రమంగా ముందుకు సాగుతుంది" అని అన్నారు. అయ్యప్ప మాలధారులు కార్తీకమాసం నుంచి ప్రారంభమయ్యే దీక్షలను క్రమశిక్షణతో పాటించడమే కాకుండా సామాజిక సేవకు కూడా ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందవరం నరసింహ గౌడ్, మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గురుస్వాములు మధుసూదన్ రెడ్డి విక్రమ్ రెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ భక్తి సేవయే జీవిత పరమార్ధం

**జహీరాబాద్, నవంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** వ్యక్తి తన దిన చర్యలు కొనసాగిస్తూ నే కృష్ణ భక్తిలో నిమగ్నం కావాలని అదే జీవిత పరమార్ధమని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు విభిషణ్ ప్రభుజీ వ్యాఖ్యానించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక హనుమాన్ మందిర్ ప్రాంగణంలో 180 వ నగర సంకీర్తన నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన ప్రవచించారు. సర్వ జగత్తును ఏక తాటిపై మోస్తూ అనుక్షణం సర్వ ప్రాణులను కాపాడుతున్న శ్రీ కృష్ణ భగవానుడిని భక్తితో సేవ చేయడమే తన కర్తవ్యంగా భావించాలని హితవు పలికారు. అడుగు ముందుకు వేసే ముందు కష్టంగా అనిపించినా కృష్ణ భక్తి రస భావనలో లీనమైన వారికి వేసే ప్రతి అడుగు లోనూ బ్రహ్మాండమే కనిపిస్తుందన్నారు. జన్మ మృత్యు జరా వ్యాధులనుండి తప్పించుకోవ డానికి హరీ నామ సంకీర్తన మినహా మరే మార్గం లేదన్నారు. ప్రతి నిత్యం ఒక మాల జపం చేయడం ద్వారా మనలోని దుర్గుణాలు దూరం అవుతాయని, అదే పనిగా క్రమంగా పెంచుకుంటూ పోవాలని సూచించారు. నిత్య జపం సర్వ పాపహరణం అంటూ ఆయన భక్తులకు హితబోధ చేశారు. భగవద్గీత లోని రెండవ అధ్యాయం 51 వ శ్లోకం పటింప చేసి సోదాహరణంగా వివరించారు. అంతకు ముందు శ్రీ కృష్ణ కీర్తనలు పాడుతూ శోభా



యాత్ర నిర్వహించారు. జహీరాబాద్ పట్టణం లోని ప్రధాన కూడలి వద్ద భక్తి భావంతో నృత్యాలు చేశారు. స్వస్తిక్ రెస్టారెంట్ నిర్వాహకులు ప్రసాద వితరణ చేపట్టగా హనుమాన్ మందిర్ అర్చకులు ఆశిష్ తీవారి మహారాజ్ భక్తులకు ఆశీర్వాదం అందజేశారు. వచ్చే ఆదివారం కూడా హనుమాన్ మందిర్ ప్రాంగణంలోనే 181వ సంకీర్తన జరుగు తుందని, భక్తులు తమతో పాటు కుటుంబ సభ్యులను సైతం భాగస్వామ్యం చేయాలని హరేకృష్ణ మూమెంట్ నిర్వాహకులు కోరారు. ఇదే క్రమంలో జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది.

# గణితంలో పీహెచ్.డీ. సాధించిన గీతం పరిశోధకురాలు స్వప్న దాచేపల్లి

### మైక్రోపోలార్, నానో ఫ్లూయిడ్లపై పరిశోధనకు గుర్తింపు
### గీతం ప్రతిభకు మరో మైలురాయి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (నవంబర్10)** గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ, హైదరాబాద్ క్యాంపస్‌కి చెందిన స్కూల్ ఆఫ్ సైన్స్ గణితశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని డాక్టర్ స్వప్న దాచేపల్లి గణితంలో పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించారు.

'మైక్రోపోలార్, నానో ఫ్లూయిడ్ సమస్యలపై వేడి, ద్రవ్యరాశి బదిలీ విశ్లేషణ యొక్క గణన పరిష్కారాలు' అనే అంశంపై ఆమె విశ్లేషణాత్మక అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శకులుగా గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణితశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. గోవర్ధన్ వ్యవహరించారు. సోమవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు.



డాక్టర్ స్వప్న చేసిన అసాధారణ పరిశోధన గణితశాస్త్ర రంగానికి, ముఖ్యంగా సంక్లిష్ట ద్రవ ప్రవాహ వ్యవస్థల గణన పద్ధతుల అభివృద్ధికి గణనీయమైన తోడ్పాటు అందిస్తున్నదని ఆయన తెలిపారు. పారిశ్రామిక ప్రక్రియలు, బయోమెడికల్ ఇంజనీరింగ్, థర్మల్ మేనేజ్మెంట్ సిస్టమ్స్ వంటి రంగాల్లో ఈ పరిశోధనకు విలువైన అనువర్తనాలు ఉన్నాయని అన్నారు.

డాక్టర్ స్వప్న పీహెచ్.డీ. పట్టా సాధించిన ంసందర్భంగా గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీ.వి.వి.ఎస్.ఆర్. వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

విశ్వవిద్యాలయం విద్యా నైపుణ్యాన్ని, ఆధునిక పరిశోధన సంస్కృతిని నిరంతరం ప్రోత్సహిస్తోందని, డాక్టర్ స్వప్న విజయం భవిష్యత్ పరిశోధకులకు ప్రేరణగా నిలుస్తుంన్నదని పేర్కొన్నారు.

## పేదల పాలిట వరం ఇందిరమ్మ ఇండ్లు



రేగోడ్ ప్రజా జ్యోతి నవంబర్ 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన టువంటి ఆరు గ్యారెంటీలలో భాగ మైన ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదల పాలిట వరంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు భరోసాగా ఉంటుందని పిసిసి మున్నూరు కిషన్ తెలిపారు రేగోడ్ గ్రామానికి చెందిన పుట్టి లక్ష్మి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు గా మండల అధికారులు ఎంపీడీవో సీతారామమ్మ ఎమ్మార్వో దత్తారెడ్డి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాలచెరువు రాధాకిషన్,మండల కో ఆప్షన్ చోటు మియా, మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు కుమ్మరి ప్రభాకర్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి నారాయణ గున్న సంగమేశ్వర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు హేమలత బుజ్జమ్మ యాదయ్య ఉన్నారు

## ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**అందోలు, నవంబర్10, (ప్రజాజ్యోతి):** అందోలు మండలం మాసాన్ పల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. గత ఏడాది కార్తీక మాసం బహుళ షష్టి రోజున అమ్మవారి ప్రతిష్ట జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది విశ్వావసు నామ సంవత్సరంలో వచ్చిన కార్తీక మాసం బహుళ షష్టి సోమవారం రోజున ఆలయ పూజారి రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ఆశీస్సులతో మాసాన్ పల్లి గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షిక వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, పుణ్యావచనము, నవగ్రహ పూజ, ఆవాహిత మంటప హోమం వంటి క్రతువులు వేద పండితులచే నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాధవానంద స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులనుద్దేశించి ఆశీ ప్రసంగం చేశారు. ప్రజలు ఉత్తమ జీవన విధానాన్ని అలవర్చుకోవడానికి భక్తి మార్గం ఏకైక మార్గమని, భక్తి మార్గం అలవర్చుకున్నవారు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని ఉత్తమ జీవనాన్ని ఆచరిస్తారని ఇతరులకు కీడు చేయరని అన్నారు. భక్తి మార్గాన్ని మనం ఆచరిస్తూ మన పిల్లలకు దాని ఆవశ్యకతను తెలియజేప్పాలన్నారు. గ్రామంలో పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరపడం సంతోషంగా ఉందని, ఇదే ఉత్సాహంతో గ్రామస్తులంతా ప్రతీ ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఆదివారం అమ్మవారి సన్నిధిలో ఒక గంట సమయం గడపడం రివాజుగా చేసుకోవాలన్నారు.





# అనుమతులేని పరిశ్రమ కన్స్ట్రక్షన్ పై చర్యలు చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ ఆదేశాలు తూచ్**
- **అక్రమాలకు కేరాఫ్ కళకళ**
- **టీఎం టైర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఇల్లీగల్ కన్స్ట్రక్షన్ ఆపలేని అధికారాపై చర్యలు చేపట్టాలి**



**మనోహరాబాద్, నవంబర్ 10 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా కళ్ళకల్, గ్రామ శివారులో ఉన్నటువంటి టీఎం టైర్స్ ట్యూబ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో అనుమతులు లేకుండా అక్రమ షెడ్డు నిర్మాణం అధికారుల కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ప్రొసిడింగ్ తో కూడిన ఆదేశాలు ఇచ్చిన సంబంధిత అధికారులు మాత్రం నిద్రలోనే ఉన్నారని కళ్ళకల్ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సోమవారం, గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి ప్రియాంకకు అక్రమ షెడ్డు నిర్మాణం చేస్తున్న పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. టీఎం టైర్స్ టూ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమపై చర్యలు తీసుకోకపోతే సమాచార హక్కు చట్ట ప్రకారం. వివరాలు సేకరించి అధికారులు సస్పెండ్ అయ్యే విధంగా చూస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారు లకు సిద్ధ శుద్ధి ఉంటే వెంటనే పరిశ్రమ తీసుకొని టాక్స్ వసూలు చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ ప్రజలు పలుమార్లు విన్నవించిన అధికారులకు మాత్రం చెవిటోన్ ముందల శంఖం ఊదినట్లు గా ఉందని కళ్ళకల్ గ్రామ ప్రజలు ఆరోపిస్తు న్నారు. వారం రోజులు గడిచిన అధికారులు పరిశ్రమపై చూడకపోవడం సూచనీయమని అక్రమాల కు కేరాఫ్ అని చెప్పుకోవచ్చు అని కల్లకల్ గ్రామ ప్రజలు అధికారులపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో పురం గిరిధర్, ఇంద్రసేన యాదవ్, ఉట్ల రమేష్, పెంటయ్య యాదవ్, బంటు నాగేష్, సునీల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# జిల్లా ప్రజావాణిలో దరఖాస్తు.. సమస్య పరిష్కారమయ్యేనా

**-అందోలు ప్రజావాణి పనితీరును నిరసిస్తూ జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు**
**-అధికారుల అలసత్వం పట్ల స్థానికుల ఆగ్రహం**

**అందోలు, నవంబర్10, (ప్రజాజ్యోతి):** అందోలు తహసీలు కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో పరిసర గ్రామస్తులు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల దరఖాస్తు చేయగా నెల రోజులు గడుస్తున్నా ప్రజావాణిలో ఫిర్యాదుకు మోక్షం లభించలేదు. అధికారులు నెల రోజులుగా ఉలుకు పలుకు లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సమస్య తీవ్రమైనదని, అలసత్వం వహిస్తే ప్రమాదాలు తప్పవని భావించిన పరిసర గ్రామాల యువకులు సమస్య తీవ్రతను.. పరిష్కార ఆవశ్యకతను.. వివరిస్తూ జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సంబంధిత ఫిర్యాదుదారు స్పందిస్తూ ప్రజా సమస్యను పరిష్కరించాలని కోరుతూ అందోలు ప్రజావాణిలో గత నెల 13వ తేదీన ఫిర్యాదు చేసాం. దాదాపు నెల రోజులు గడిచినా సంబంధిత అధికారులు ఎవరూ చర్యలు తీసుకోలేదు. సమస్య పరి ష్కారానికి కృషి చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. అందోలు ప్రజావా ణి పనితీరు పై, ప్రయాణంలో భద్రత విషయంలో గల సమస్యలను ఏకరువు పెడుతూ జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి ఏర్పాటు చేస్తే అధికారులు లక్ష్యాన్ని నీరుగారిస్తున్నారని వాపోయారు. ప్రజా సమస్యల పట్ల మొద్దు నిద్ర నటిస్తున్న అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా మండల ప్రజావాణిలో పరిష్కరిం చబడని ప్రజా సమస్య జిల్లా ప్రజావాణిలో పరిష్కారమయ్యేనా వేచి చూడాలి.

# టీఎస్ఐఐసీ పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం



**మునిదేవుని పల్లిలో భూ సేకరణపై రైతుల అభిప్రాయ సమావేశం. 200 గజాల ఇంటి స్థలం, ఎకరాకు కోటి రూపాయలు ఇవ్వాలని రైతుల డిమాండ్. న్యాయమైన పరిహారం అందించేందుకు కట్టుబడి ఉంటాం. ఆర్డీవో రవీందర్.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి**
మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 92 ప్రభుత్వ భూమిలో ఉన్న 293 ఎకరాలు 17 గుంటల భూమిని టీఎస్ఐఐసీ పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం సేకరించేందుకు అధికారులు రైతులతో అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్, కొండాపూర్ తహసీల్దార్, టీఎస్ఐఐసీ పటాన్చెరు అధికారులు పాల్గొన్నారు.

**రైతుల డిమాండ్లు**

రైతులు సమావేశంలో తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 2013 భూ సేకరణ విధానం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలు ప్రారంభమైన తర్వాత స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. భూమి కోల్పోయిన పత్తి రైతులకు 200 గజాల స్థలం ఒక ఎకరం చొప్పున 1 కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**అధికారుల స్పందన**

ఆర్డీవో రవీందర్ మాట్లాడుతూ, ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభిప్రాయాలు ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్, సీఐ సుమన్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలోని మల్కాపూర్ సహకార సంఘం అధ్యక్షుడు ఆకుల పవన్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వయోలతో పాటు సొసైటీ డైరెక్టర్లు వీరేశం, పట్నం సురేష్, అనంతయ్య, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, రాములు, మాజీ ఎంపీటీసీలు విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ ప్రకటించినందున రైతులు దళారులను నమ్మకుండా నేరుగా సొసైటీల వద్దే వడ్లు అమ్మాలని సొసైటీల వద్ద వడ్లకు సరైన తూకం మద్దతు ధర లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్, వయోలు, రైతులు దేవయ్య, ఎల్లయ్య,మౌలానా, యాదగిరి, మహేందర్రెడ్డి, సత్యనారాయణ, శ్రీశైలం, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల తనిఖీ.

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తాసిల్దార్ అశోక్.**





కొండాపూర్ ప్రజా జ్యోతి కొండాపూర్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను తహసిల్దార్ అశోక్, ఎంఈఓ దశరథ్ కలిసి సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ క్లాసుల్లో బోధన ఎలా జరుగుతోందో, ఉపాధ్యాయులు స్టడీ మెటీరియల్ సహా సమగ్రమంగా బోధిస్తున్నారా అనే విషయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలో అందిస్తున్న విద్యా ప్రమాణాలు, సౌకర్యాలపై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఉన్నతమైన, నాణ్యమైన విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఉపాధ్యాయులు తెలిపారు.

## లారీ బైక్ ను ఢీ కొట్టడంతో గొల్లపల్లి మహిళా మృతి



కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలో ని గొల్లపల్లి గ్రామానికి చెందిన మృతురాలు ఎర్రోళ్ల సునీత భర్త ఎర్రోళ్ల సామెలు, వయసు.40 అనే ఆమె భర్త సామెల్ తో కలిసి ఫతేపూర్ గ్రామం శంకర్ పల్లి మండలం లోని తన ఆడపడుచు లక్ష్మి ఇంటికి వెళ్ళి తిరిగి మెదక్ వెళుతుండగా మార్గ మధ్యలో పోతిరెడ్డి చౌరస్తా దగ్గరలో ఒక లారీ అతివేగం గా నడుపుతూ మృతురాలు పయనిస్తున్న పాషన్ ప్రో బైక్ ను టక్కర్ ఇవ్వగా మృతురాలు సునీత కి లారీ టైరు కింద పడి చనిపోయింది. భర్త సామెలు పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంగారెడ్డి పోలీసులు తెలిపారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్-17 నారీ సెల్ ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం




కల్హేర్. 10. నవంబర్. ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలో నిన్న అలంక నియోజకవర్గంలోగల ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్-17 నారీ సెల్ ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం ఆనందంగా, ఉత్సాహంగా నిర్వహించ బడింది.

ఈ కార్యక్రమంలో మహిళామణులు నారీ ఐ.సీ.ఐ. క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటలు, పాటలు, వినోద కార్యక్రమాలతో మురిసిపోయారు. పిల్లల సంరక్షణ బాధ్యత చదువు సన్నిలపై శ్రద్ధ బంధువుల పట్ల ఆప్యాయత సమాజం పట్ల గౌరవం మంచి చెడు అవగాహన అందరూ కలిసికట్టుగా ఉండే విధంగా చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలందరూ ఒక శక్తిగా ఎదగాలని ఆశక్తి ఆదిశక్తి గా అవతరించిందని కావున మహిళా అందరూ ధైర్యం సాహసం మౌనం ఓపిక అన్ని రకముల పెద్ద రుచులు కలిగినటువంటి గుణంలో కలిగిన మహిళలుగా అవతరించాలని అందరి కొరకు పాటుపడే కేవలం ఒక మహిళా అనేది డైరెక్టర్ శ్వేత తెలిపారు వనభోజనాల విశిష్టతను వివరిస్తూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించారు. ఈ వేడుకను నారీ సెల్ డైరెక్టర్ శ్వేత, ఇంపాక్ట్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది


కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ అనుభవాలను పంచుకుంటూ ఇలాంటి సాంఘిక, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని అభిలషించారు.


# సిండికేట్ దోపిడీ నుండి రైతులను కాపాడండి

- రైస్ మిల్లర్లు, ఐకెపి కొనుగోలు సెంటర్ నిర్వాహకులు కలిసి..
- రైతుల వద్ద మూకుమ్మడిగా దోపిడీ చేస్తున్నరు
- కొనుగోలు సెంటర్ల వద్ద సంచికి కిలోన్నర తరుగు..
- మిల్లుకు వెళ్లిన తర్వాత ఒక్కోలోడుకు 10-15 బస్తాలు కట్ చేస్తున్నరు
- రైతు ఒప్పుకోకపోతే లోడ్ దించుకోమంటూ బెదిరిస్తున్నరు
- ఆరుగాలం కష్టపడి పండించిన రైతును కాపాడండి
- సంగారెడ్డి ప్రజావాణిలో బాధిత రైతు దరఖాస్తు



**అందోలు, నవంబర్10, (ప్రజాజ్యోతి):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే సమయంలో ఐకెపి సెంటర్ నిర్వాహకులు రైస్ మిల్లర్లు కలిసి సిండికేట్ గా మారి రైతుని నిలువు దోపిడీ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులను నిలువు దోపిడీ చేస్తున్న సిండికేట్ వ్యవస్థ నుండి రైతులను కాపాడాలని అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామానికి చెందిన ఓ బాధిత రైతు సంగారెడ్డి ప్రజావాణిలో సోమవారం తన సమస్యను వివరిస్తూ దరఖాస్తు చేశాడు. ఈ విషయమై రైతు ప్రజాజ్యోతితో మాట్లాడుతూ.. రేయింబవళ్లు కష్టపడి పండించిన పంట అధిక వర్షాలకు కొంత పాడైతే చేతికి వచ్చిన పంట అమ్ముకునే సమయంలో తరుగు పేరుతో జరుగుతున్న మోసం వల్ల మరింత నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. ఐకెపి సెంటర్ నిర్వాహకులు, రైస్ మిల్లర్లు కలిసి రైతును నిలువునా దోపిడీ చేస్తున్నారని, గ్రామంలో నిర్ణయించిన దాని కంటే రైతు వద్ద నుండి ఎక్కువ తరుగు తీసేందుకు తడిసిన ధాన్యం అంటూ.. తాలు ఎక్కువగా ఉంది అంటూ.. తేమశాతం సరిగా లేదు మీ లోడ్ రిజక్ట్ అవుతుంది మళ్లీ ఏ మిల్లు కూడా తీసుకోదు అంటూ.. ఐకెపి సెంటర్





నిర్వాహకులు రైతులను భయాందోళనలకు గురి చేస్తూ అధికతరుగు తీసేందుకు బలవంతంగా ఒప్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కో బస్తా 40కిలోల 600 గ్రాములుగా తూకం వేయాల్సి ఉండగా తరుగు పేరుతో ఒక్కో బస్తా42 కిలోలుగా తూకం వేస్తున్నారు. ఆపైన ఎటువంటి తరుగు తీయం అంటూ ఇటీవల గ్రామంలో రైతుల సమక్షంలో సమావేశం జరిగినప్పుడు తీర్మానం కూడా రాసుకున్నారు. అయినప్పటికీ కొనుగోలు సెంటర్ వద్ద ఒక్కో బస్తా 42 కిలోలుగా తూకం వేసి, మిల్లు దగ్గరికి వెళ్లిన తర్వాత లారీ లోడ్ కు 10 సంచులు.. 15 సంచులు.. తరుగు తీస్తామంటూ బేరమాడుతున్నారు. ఇదంతా రైస్ మిల్లర్లు మరియు కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు కలిసి సిండికేట్ గా మారి రైతులను దోపిడీ చేసేందుకే ఆడుతున్న నాటకంగా రైతులు ఆరోపిస్తున్నారు. రైతు ధాన్యం మిల్లు దగ్గరికి వెళ్లిన తర్వాత ధాన్యాన్ని తిరిగి ఇంటికి తీసుకురావడం రవాణా ఖర్చులు మీద వేసుకోవడమే కాబట్టి చేసేదేమీ లేక రైతులు నష్టపోతున్నా నోరు మెదపలేకపోతున్నారు. అధిక వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని తరుగు తీయకుండా బేషరతుగా రైతుల నుండి ధాన్యాన్ని సేకరించి రైతులను ఆదుకోవాలని, తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీని నివారించాలని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు రైతు పుట్ల రమేష్ తెలిపారు.